'పది' పరీక్షకు విద్యార్థి ఆలస్యం

ఊట్కూర్, మార్చి 21 : రాష్ట్ర వ్యాప్తంగా పది తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు నిర్వహించిన ఉర్దూ లాంగ్వేజ్ పరీక్షకు ఓ విద్యార్థి కొద్ది నిమిషాల వ్యవధి ఆలస్యంగా హాజరుకావడంతో అధికారులు పరీక్ష రాసేందుకు నిరాకరించిన ఘటన చోటుచేసుకున్నది. ఈ ఘటనకు సంబంధించి ఎగ్జామినేషన్ అధికారుల సమాచారం మేరకు ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఉమేర్ స్థానిక మిల్లత్ ఉర్దూ మీడియం పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షకు 20 నిమిషాలు ఆలస్యంగా హాజరయ్యాడు. గేటు బయట ఉన్న పోలీసులు విద్యార్థిని లోపలికి వెళ్లేందుకు నిరాకరించారు. విషయాన్ని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ సుదర్శన్ దృష్టికి తీసుకురాగ ఉన్నతాధికారులు సైతం నిబంధనలను ఉల్లంఘించినట్లు అవుతుందని తెలపడంతో సదరు విద్యార్థి పరీక్ష రాయకుండానే వెనుతిరిగి వెళ్లిపోయారు. కాగా విద్యార్థి రంజాన్ నెల ఉపవాస దీక్షల కారణంగా ఉదయం నిద్రలేచేందుకు ఆలస్యమైందని, అందుకే పరీక్షా కేంద్రానికి సకాలంలో హాజరు కాలేకపోయానని చెప్పుకొచ్చారు.

ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు

మక్తల్, మార్చి 21 : బీసీలకు చట్టసభలో 42 శాతం రిజర్వేషన్ పెంచాలని శాసన మండలిలో తన గళం విప్పిన కల్వకుంట్ల కవితక్కకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని మక్తల్ నియోజకవర్గ రజక సంఘం నాయకుడు పారేవుల ఆనంద్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి సమావేశంలో భారత రాష్ట్ర సమితి శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితమ్మ బీసీలకు చట్టసభలో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని గళం వినిపించినందుకు ఆమెకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశామని, రాబోయే ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చినందుకు శాసనమండలిలో కలిసి కవితమ్మకు కృతజ్ఞతలు తెలియజేయడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఆనంద్

భూ సేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

నారాయణపేట టౌన్, మార్చి 21 : నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నీటిపారుదల, మున్సిపల్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎత్తిపోతల పథకంలో భాగంగా ఊట్కూర్ మండలం దంతెన్‌పల్లిలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. కోస్గి పట్టణంలో రోడ్డు విస్తరణ పనులపై మాట్లాడుతూ 22మంది వేసిన రిట్ పిటిషన్‌పై న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని కోర్టు ఆదేశాల మేరకు పిటిషనర్లకు పరిష్కారం చూపాలన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి..

ఓటరు జాబితా రూపకల్పన, సవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదనపు కలెక్టర్ బెన్‌షాలం మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా తయారీకి రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆయా శాఖాల అధికారులు పాల్గొన్నారు.

మొదటి రోజు ప్రశాంతం

- ప్రారంభమైన 'పది' పరీక్షలు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేందిరబోయి
- పరీక్ష సెంటర్ల వద్ద గట్టి బందోబస్తు

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో పదో తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రభుత్వం సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించి మాస్ కాపింగ్‌కు తావులేకుండా చర్యలు తీసుకొని పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం 8:30గంటలకే కేంద్రాల వద్దకు చేరుకున్న విద్యార్థులను క్షుణ్ణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పరిశీలించి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండ పోలీసులు బందోబస్తు చేపట్టారు.

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 21 : పాలమూరు జిల్లావ్యాప్తంగా మొదటి రోజు పది పరీక్షలకు 12,785 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 12,744 మంది హాజరయ్యారు. హాజరుశాతం 99.68శాతం నమోదు అయ్యింది. రెగ్యూలర్ కేటగిరీలో 39 మంది, ప్రైవేట్‌లో ఇద్దరు విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి, డీఈవో ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీరోడ్ ఉన్నత పాఠశాల, క్రీస్తు జ్యోతి విద్యాలయాన్ని ఆమె పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎస్పీ జానకి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. మూడు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిరబోయి, రెండు కేంద్రాలను అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, 11 కేంద్రాలను డీఈవో ప్రవీణ్‌కుమార్, 25 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి. కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఉన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేటరూరల్, మార్చి 21 : పేట జిల్లా వ్యాప్తంగా 38 రెగ్యులర్, 1 ప్రైవేట్ పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 7,635 మంది విద్యార్థులకు గానూ 7,613 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 22మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఆరుగురు ప్రైవేట్ విద్యార్థులకు గానూ ముగ్గురు పరీక్షలు రాయగా ముగ్గురు గైర్హాజరయ్యారు. పేటలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ సందర్శించి అక్కడ ఉన్న సీఎస్, డీవోలతో వివరాలను అడిగి తెలుసుకొన్నారు.

నారాయణపేటరూరల్ : పేట పరీక్షా కేంద్రాన్ని తనిఖి చేస్తున్న పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

బాలానగర్‌లో..

బాలానగర్, మార్చి 21 : మండల కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం 633 మంది విద్యార్థుల కు గానూ, 630 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో శంకర్ తెలిపారు. బాలికోన్నత పాఠశాల, బాలికల గురుకులం, ప్రభుత్వ జూనియర్ కళాశాల్లోని పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సై లెనిన్ సిబ్బందితో పోలీసు బందోబస్తు నిర్వహించారు. తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

రాజాపూర్‌లో..

బాలానగర్ (రాజాపూర్), మార్చి 21 : రాజాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 209మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో సుధాకర్ తెలిపారు. నవాబ్‌పేట ఎంఈవో నాగ్యానాయక్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంఈ వో, ఎస్సై శివానందం కేంద్రాలను పరిశీలించారు.

హన్వాడలో..

హన్వాడ, మార్చి 21 : మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 535మంది విద్యార్థులు పది పరీక్ష రాయల్సి ఉండగా 533 మంది హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. తాసీల్దార్ కిష్టానాయక్, ఎంఈవో గోపాల్‌నాయక్ కేంద్రాలను తనిఖీ చేశారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, మార్చి 21 : దేవరకద్ర కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రంలో మొత్తం 681 మంది విద్యార్థులకు గానూ ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు ఎంఈవో బలరాం తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సై నాగన్న గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, మార్చి 21 : పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతగా జరిగాయి. మండల కేంద్రంలో రెండు కేంద్రాల్లో 347 మంది విద్యార్థులకు ఇద్దరు గైర్హాజరైనట్లు ఎంఈవో వెంకటయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని ఎస్సై శివనాగేశ్వర్ తెలిపారు.

మరికల్‌లో..

మరికల్, మార్చి 21 : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాలను నిర్వహించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా 144 సెక్షన్‌ను అమలు చేసినట్లు ఎస్సై రాము తెలిపారు.

కౌకుంట్లలో..

దేవరకద్రరూరల్,(కౌకుంట్ల) మార్చి 21 : కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 128మంది విద్యార్థులకు గానూ వంద శాతం విద్యార్థులు హాజరయ్యారు. చిన్నచింతకుంట మండలం, చింతకుంటలోని జెడ్పీహెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో 263 మంది విద్యార్థులకు గానూ ఒక్కరు గైర్హాజరుకాగా 262 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వడ్డేమాన్ పరీక్షా కేంద్రంలో 210 మంది విద్యార్థులకు గానూ 209 మంది పరీక్షలు రాసినట్లు ఆయా పరీక్షా కేంద్రాల అధికారులు తెలిపారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, మార్చి 21 : జడ్చర్లలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. జడ్చర్ల మండలంలో మొత్తం 1,801 మంది విద్యార్థులకుగానూ 1,796 మంది పరీక్షకు హాజరుకాగా, ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. జడ్చర్లలోని బాలుర జెడ్పీహైస్కూల్, సెయింట్‌ఆగ్నేస్ హైస్కూల్, ఉదయ మెమోరియల్ హైస్కూల్, సెయింట్ పాల్స్ హైస్కూల్, జడ్చర్ల జెడ్పీ హైస్కూల్, బాదేపల్లి హైస్కూల్‌తోపాటు మండలంలోని కోడ్గల్ జెడ్పీ హైస్కూల్స్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షలు ప్రారంభమయ్యాయి.

మక్తల్‌లో..

మక్తల్, మార్చి 21 : మక్తల్‌లో మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి అనిల్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 6 కేంద్రాల్లో మొత్తం 1,371 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరుకాగా 1,369 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు.

ధన్వాడలో..

ధన్వాడ, మార్చి 21 : మండలంలోని మోడల్ స్కూల్‌లో 210మంది విద్యార్థులకు గానూ 209మంది విద్యార్థులు, కొండాపూర్ పాఠశాలలో 226 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో గాయత్రి తెలిపారు.

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : మహాత్మాగాంధీరోడ్ పాఠశాలలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

రెగ్యులర్ చేయాలి

మక్తల్, మార్చి 21 : దేశ ప్రజల సంరక్షణకు జాతీయ మిషన్ పథకాన్ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కర్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తిరుపతికి ఆశకార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులర్ చేసి ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు అందజేయాలన్నారు.

'మత్స్యకారులపై చిన్నచూపు తగదు'

భూత్పూర్, మార్చి 21 : మత్స్యకారుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు తగదని మత్స్య సహకారం సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక పోలీసులు మత్స్యకారులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2025 రాష్ట్ర బడ్జెట్‌లో మత్స్య శాఖకు నిధులను కెటాయించకపోవడం దారుణమన్నారు. మత్స్యశాఖకు నిధులను కెటాయించకపోవడం పట్ల రాష్ట్ర మత్స్యశాఖ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా పోలీసులు మత్స్యకారులను ముందస్తుగా అరెస్టు చేయడం ధారుణమన్నారు. బీసీ-డీ ఉన్న మత్స్యకారులను బీసీ-ఏలోకి ప్రభుత్వం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకారులు సత్యనారాయణ, వెంకట్రాములు, ఎర్రబాలప్ప, వెంకట్‌రాజు, ఆంజనేయులు, శ్రీశైలం, మల్లేశ్ పాల్గొన్నారు.

భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న సత్యనారాయణ

మత్స్యకారుల ముందస్తు అరెస్టు

మూసాపేట(అడ్డాకుల), మార్చి 21 : తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న మత్స్యకారులను అడ్డాకుల పోలీసులు శుక్రవారం ముందుస్తు అరెస్టు చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మత్స్యకారుల ఇండ్ల వద్దకు పోలీసులు వెళ్లి ఒక్కొక్కరిగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తతో వారిని విడిచి పెట్టారు. అరెస్టు అయిన వారిలో రాములు, లక్ష్మీనర్సింహ, కృష్ణయ్య, రమేశ్, రాజు, వెంకటయ్య, మల్లికార్జున, జానకిరాములు, తిరుపతయ్య ఉన్నారు.

అడ్డాకుల పోలీస్ స్టేషన్ వద్ద అరెస్టు అయిన మత్స్యకారులు

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భూత్పూర్, మార్చి 21 : మండలంలోని కొత్తూర్, కరివెన, కొత్తమొల్గర గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ క్రమంలో ఆయన కొత్తూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు శివ తల్లి ఇటీవల మృతి చెందగా, కరివెన గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త బోయ బుచ్చన్న ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకొని ఆ రెండు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు బస్వరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, యాదిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, మార్చి 21 : లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా కోర్టులో పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా లో డ్రంకెన్ డ్రైవ్ కేసులను కొనసాగించాలని ఆదేశించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ కేసులు, చార్జీషీట్, ఎన్ఐ యాక్ట్ పెండింగ్ తదితర అంశాలపై చర్చించారు. మే 10వ తేదీన జిల్లా కేంద్రంలోని కోర్టు, కోస్గిలోని కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్, కోస్గి జూనియర్ సివిల్ జడ్జి ఫరహీన్ భేగం, డీఎస్పీ లింగయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ బాలప్ప, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంవీఎస్‌లో వికసిత్ భారత్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 21: మహబూబ్‌నగర్ క్రిస్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం వికసిత్ భారత్ యాత్ర పార్లమెంట్ ఫెస్టివల్ 2025 ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ యాత్ ఫెస్టివల్ రెండు రోజుల కార్యక్రమని ఉమ్మడి జిల్లా నుంచి నుంచి 18-25 సంవత్సరాల యువతీ, యువకులు 134 మంది ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనే అంశంపై మూడు నిమిషాలు మాట్లాడతారని వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిలో పది మందిని జ్యూరీ కమిటీ సభ్యులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణాసుధాకర్‌రెడ్డి, ఉన్నారు.

కవితలు ఉపయోగపడాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 21: విద్యార్థినుల ఆలోచనలు అక్షర రూపం దాలుస్తూ కవితలుగా మారి సమాజహితానికి ఉపయోగపడాలని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ కవిత దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాడుక పదాలతో కూడా కవిత్వం రాసే విధానాన్ని వివరించారు.

రైతులు సహకరిస్తేనే అభివృద్ధి

దేవరకద్ర, మార్చి 21 : సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రతి రైతు సహకరించాలని దేవరకద్ర సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాథమిక సహకార పరిధిలోని రైతులు సహకరిస్తే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలం చేల్లిస్తే సంఘం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎక్బల్ పాషా, రాజు, నర్వశ్రీనివాస్‌రెడ్డి, సీఈవో శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

జడ్చర్లటౌన్, మార్చి 21 : ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల మండలంలోని ఆలూర్ గ్రామంలో జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో తిరుగుతూ అడవుల సంరక్షణను గురించి ప్రజల్లో చైతన్యం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం షరీఫ్ మాట్లాడుతూ అడవుల సంరక్షణతో జరిగే ప్రయోజనాలను గురించి వరించారు. ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుకన్య పాల్గొన్నారు.

హిజ్రాను హత్యచేసిన నిందితుడిని ఉరితీయాలి

మహబూబ్‌నగర్, మార్చి 21 : హిజ్రాను ప్రేమ పేరుతో మోసం చేసి దారుణంగా హత మార్చిన నిందితుడిని వెంటనే ఉరితీయాలని హిజ్రాలు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కొంత మంది హిజ్రాలు దీపు అనే హిజ్రాను హత మార్చినందుకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. అనంతరం హిజ్రాలు మాట్లాడుతూ మాతోటి హిజ్రా దీపును బన్నీ అనే యువకుడు ఆమెను దారుణంగా ఆమె శరీర భాగాలను ముక్కలు ముక్కలు కోసి హత మార్చిన నిందితుని పోలీసులు పట్టుకొని కఠిన చర్యలు తీసుకొని ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మక్తల్, మార్చి 21 : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లంకల గ్రామంలో శుక్రవారం మధ్య రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై కుర్మయ్య కథనం మేరకు నర్వ మండలం లంకల గ్రామానికి చెందిన పాలెం ఆంజనేయులు(41) నారాయణపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి విధులు ముగించుకొని లంకల గ్రామానికి రాగా మృతుడు ఆంజనేయులు భార్య రంగమ్మతో రాత్రి వాగ్వాదం చోటు చేసుకోవడంతో, తెల్లవారుజామున ఆంజనేయులు ఉరేసుకొని కనిపించాడు. భర్త చనిపోయిన విషయాన్ని గోప్యంగా ఉంచిన రంగమ్మ ఉదయం రోజువారీ లాగానే అన్ని పనులు చేసుకుంటూ ఉంది. మృతుని పిల్లలు నాన్న చనిపోయాడు అంటూ బయటికొచ్చి చెప్పడంతో గ్రామస్తులు పరీక్షించగా ఆంజనేయులు ఉరేసుకొని మృతి చెందిన విషయాన్ని భార్య గోప్యంగా ఉంచడంపై గ్రామస్తులు ఆమెపై దాడి చేయడం మొదలుపెట్టడంతో నర్వ పోలీస్ స్టేషన్‌కి సమాచారం తెలియడంతో ఎస్సై కురుమయ్య తన సిబ్బందితో లంకల గ్రామానికి చేరుకొని, మృతుని భార్యపై చేస్తున్న దాడిని నివారించి, మృతదేహాన్ని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆంజనేయులు మరణంపై పలు అనుమానాలు ఉన్న నేపథ్యంలో పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా కేసునమోదు చేస్తామని, ప్రస్తుతం ఆంజనేయులు మృతి అనుమానాస్పదంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, G.Canrod Grabel Samuel S/o Anandam Samuel, aged 38 years,Occ: Pvt. Employee, R/o H.No. 1-2-49/F, Christian Colony, Mahabubnagar Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & Parcel of Residential house plot No.31 & 32, exent 410 Sq.Yards,in Sy.No. 122, situated within the limits of Christianpally H/o Mahabubnagar now merged in Mahabubnagar Municipality.

Bounded by: East: plot no.33 & 34, **West:** 20ftroad, **North:** Plot No.30, **South:**20 ft road.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar ARB. Claim No.370 of 2024

Between
SHIRIRAM CHITS (INDIA) (P) L.T.D., BR.Mahabubnagar thought Legal Manger and G.P.A. Sri Asgar Abbas S/o Md.Mazhar Hussain, aged 42 Years, R/o Mahabubnagar
... Disputant/Claimant
And
1. B. Sumalatha W/o B.Anjilaiah, aged 26 years, Occ: Pvt. Employee, SGT,Maddur Mdl, Narayanapet Dist. R/o H.No: 3-52, Vepoor Vi, Hunwada Mdl, Mabubngar - 509334.
2. Santi Ramesh S/o Rangaiah, aged 32 years, Occ: A.R Police Constable, Gachibowli, R/o H.No:1-77,Vepoor Vi,Hunwada Mdl, Maha bubnagar- 509334.
4. Bandari Rajaiah S/o B.Anjilaiah, aged 34 years,Occ:A.R Police Constable, Yousufguda, 1st Battalion, Hydrabad R/o H.No.1-68, Vepoor Vi, Hunwada Mdl,Mahabubnagar -509334.
5. Boyini Anjilaiah S/o Venkataiah, Aged 33 years, Occ: PC.No: 3067, Kosgi Police Station, Narayanapet Dist R/o H.No.3-52, Vepoor Vi, Hunwada Mdl, Mahabubnagar -509334.
...Opponents

Claim for Recovery of Rs.4,25,850/- (Rupees Four Lakhs twentyfive thousand eight hundred fifty only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **29-03-2005** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate H.No.8-6-212, Padmavathi Colony Mahabubnagar . Cell No.9000002415

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Smt. K.Yadamma @